# ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 057 మంగళవారం 08-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## వ్యతిరేక ఓట్లను గుర్తించేందుకు బీజేపీ స్పెషల్ ఏజెన్సీలను పెట్టుకుంది..

### ఎస్ఐఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి

(హైదరాబాద్)

తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వ్యతిరేకులను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేకంగా ఏజెన్సీలను పెట్టుకుందని, 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీ వ్యతిరేకుల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ అంతా సిద్ధమవుతోందని గ్రహించి ఎస్ఐఆర్ రూపంలో కొత్త కుట్రలు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ నోరెత్తడం లేదని మండిపడ్డారు. సోమవారం రవీంద్రభారతిలో ప్రముఖ రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో మాట్లాడిన సీఎం.. జాతీయ స్థాయిలో సెక్యూలర్ శక్తులు సమిష్టిగా మోడీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు.

ముఖ్యమంత్రిగా ఉన్న నా నియోజకవర్గం కొడంగల్ నుంచి వలస వెళ్లిన వేల మంది పేదల ఓట్లను ఈసీ తొలగిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గంలో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో చేర్చారని ధ్వజమెత్తారు. ఇవాళ్టి ఓట్లతోనే 2029లో మోడీ ఓటమికి పునాది పడుతుందని ఓట్ల తొలగింపుపై అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎర్రజెండాను చూస్తే పేదోడికి ఒక నమ్మకం అని దేశానికి మోడీ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి.. ఆయన ఓటమే



కమ్యూనిస్టుల గెలుపు అన్నారు.

రైతుల కోసం తన జీవితాన్ని సర్వం ధారపోసిన సారంపల్లి మల్లారెడ్డిని కోల్పోవడం రైతాంగానికి తీరని లోటు అని సీఎం అన్నారు. కాలక్రమేణా రైతు సమస్యల పట్ల అవగాహన ఉన్న నాయకత్వం, రైతు సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలకు సూచన చేయాల్సిన నాయకత్వం సన్నగిల్లుతోందన్నారు. చదువు కంటే సమస్య పట్ల అవగాహన, సంస్కారంతో కూడిన అంశాలను లేవనెత్తడంలో సారంపల్లతో పోటీ పడే వారు ఈ తెలంగాణలో ఎవరూ లేరన్నారు. కౌలు రైతులు, రైతు గిట్టుబాటు ధరలతో పాటు రైతు అంశాలపై ఆయన అవగాహన గొప్పదన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల కారణంగా కాంగ్రెస్ అనేక చట్టాలు తెచ్చిందన్నారు.

## జీవో97 రద్దు చేయాల్సిందే, హై లెవెల్ కమిటీ నుండి కెకె, నవీన్ మిట్టల్‌ను తొలగించాలి..

### ఎరవెల్లి జగన్ తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ రాష్ట్ర చైర్మన్




ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులతో తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ ఆధ్వర్యంలో జీవో 97 పై ఆందోళన చేస్తున్న పాలి టెక్నిక్ విద్యార్థులు, ఉద్యోగు లతో చర్చించేశీదుకు సోమవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హై లెవల్ కమిటీ విద్యార్థులను చర్చల కోసం పిలిచి విద్యా ర్థులు లేవనేత్తిన అంశాలకు సరిగ్గా సమాధానాలు చెప్పకుండా విద్యార్థులను బెదిరించడం సరికాదని పాలిటెక్నిక్ విద్యార్థి జాక్ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్, జనార్దన్, అక్షయ్, విశాల్, అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో 30 కాలేజీల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు విలేక రుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాక్ నేతలు, విద్యార్థులు మాట్లా డుతూ తెలంగాణ ఉద్య మంలో ప్రతి తెలంగాణ బిడ్డ పాల్గొన్నట్టే మా పాలిటెక్నిక్ విద్యార్థులంతా, ఉద్యోగు లంతా ఈ పోరాటంలో వున్నారని అన్నారు. జీవో 97 పై మంత్రి వివేక్, విద్యా కమిషన్ మాజీ చైర్మన్ ఆకునూరి మురళి, కమిటీ చైర్మన్ కేకే తలోరీతిగా మాట్లాడుతున్నారని.. మా ప్రశ్నలకు సరైన సమాధానం రావడం లేదని తెలిపారు. ముందుగా పాలిటెక్నిక్ విద్యను నాశనం చేసిన నవీన్ మిట్టల్ ను వెంటనే కమిటీ నుండి తీసివేయాలని డిమాండ్ చేశారు. 97 జీవో పై అసెంబ్లీలో చర్చించాలని విద్యార్థులు కోరారు. ప్రభుత్వం కమిటీ పేరుతొ కాలయాపన చేయడం సరికాదని.. అసెంబ్లీ సమావేశం ముగిసే లోపు +శీ 97 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థులు విశాల్ విక్కి, సిరి, ప్రణిత, అమూల్య, కీర్తన, జ్ఞానదీప్, దీరజ్, పరమేష్, రాబిన్, సాత్విక 70కి పైగా మంది పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి..



డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మంత్రి వివేక్ వెంకటస్వామిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మాజీ బాల్క సుమన్ చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రజాదరణను చూసి ఓర్వలేకనే బాల్క సుమన్ మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాకా వెంకటస్వామి కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు బాల్క సుమన్‌కు లేదని మంత్రి కుటుంబం దశాబ్దాలుగా తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తున్న కుటుంబమని, అభివృద్ధిపై ఎక్కడైనా ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధమని సవాల్ చేశారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి చందనగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి ఎర్రబెల్లి రాజేష్ కార్యదర్శులు శ్రీనివాసరావు, పైడాకుల శ్రీనివాస్ నాయకులు కొక్కుల సతీష్, బొద్దుల ప్రేమ్ సాగర్,రాజ్ కుమార్, పోగుల లచ్చులు, అందుగుల మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## నేను ఆర్మీ వ్యక్తిని..

## నాకు దేశం, ప్రజలు ఫస్ట్..

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



(హైదరాబాద్)

తాను ఆర్మీ వ్యక్తినని.. తనకు దేశం, ప్రజలు ఫస్ట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన తెలంగాణ, ఏపీ జల వివాదాలపై స్పందించారు. జలాలను చంద్రబాబుకు తాకట్టు పెడుతున్నామనడం దారుణమన్నారు. తాము అధికారంలోకి వచ్చాకా కృష్ణా నీళ్ళ హక్కులపై గట్టిగా కొట్లాడుతున్నామని చెప్పారు. మంత్రిగా తాను ట్రిబ్యునల్ వాదనలకు హాజరయ్యానని చెప్పారు. 811 టీఎంసీల్లో 299 టీఎంసీలు మనకు, 512 టీఎంసీలు ఏపీకి కేసీఆర్, హరీష్ రావు రాసిచ్చారని తెలిపారు. 555 టీఎంసీలు కావాలని తాము వాదిస్తున్నామన్నారు. కృష్ణా, గోదావరి బోర్డులను రాష్ట్ర విభజన సమయంలో ఏర్పాటు చేశారని, విభజన చట్టాన్ని తానే రాయించానని కేసీఆర్ చెప్పారు కదా అని గుర్తు చేశారు.

"ఎల్ నినో నేపథ్యంలో 30 శాతం లోటు ఉంది.. దీనిని మేమేమీ సృష్టించలేదు కదా. ముందు నుంచి తాము ప్రత్యమ్నాయ పంటలు వేసుకోవాల్సిందిగా రైతులకు చెప్తున్నాం. ఇప్పుడు నీళ్లు లేకపోవడానికి కేసీఆర్ కూడా కారణమే. తుమ్మిడిహట్టిని పూర్తి చేసి ఉంటే 16 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవి. కమీషన్లు లేవని ప్రాజెక్టును కాళేశ్వరంగా మార్చారు. వాళ్ళు అధికారంలోకి వచ్చాక తుమ్మిడిహట్టికి జాతీయ హోదా ఇవ్వాలని లేఖ కూడా రాశారు. పాలమూరు రంగారెడ్డిని ఒరిజినల్‌గా జూరాల సోర్సుగా నిర్మించేందుకు జీవో ఇచ్చారు. దానిని శ్రీశైలంకు మార్చింది కేసీఆర్. నార్లాపూర్ దగ్గర పంపులు ఒక గంట నడిపి తామే ప్రాజెక్టును కట్టినట్టు చెప్పుకుంటున్నారు.

మేము రిపేర్లు చేసి నడిపిస్తున్నాం. నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్ సాగర్, ఎస్ఎల్బీసీని పడవు పెట్టి పోయారు. 1.80 లక్షల కోట్లు ఖర్చు చేసి పైసా ప్రయోజనం చెయ్యలేదు. జూరాల నుంచి పాలమూరు కట్టి ఉంటే ఎప్పుడో 70 టీఎంసీలు తరలించి 10 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవి. డిండి ప్రాజెక్టులు అసలు సోర్సును కూడా చెప్పలేదు. మేము వచ్చాకా సోర్సు ఫైనల్ చేసి టెండర్లు కూడా పిలిచినం. ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తాం.

గౌరవెల్లి, సీతారామ సాగర్, డిండి వంటి ప్రాజెక్టులకు పదేండ్లు అధికారంలో ఉంది కూడా పర్యావరణ అనుమతులు ఎందుకు తీసుకోలేదు..?." అని ఉత్తమ్ తెలిపారు.వడ్ల ఉత్పత్తి ఎక్కువ జరిగింది మా పాలనలోనే. వడ్ల సమీకరణలో తొలుత కొంత సమస్య వచ్చిన మాట వాస్తవమే.. బెంగాల్ , బీహార్ నుంచి హమాలీల కొరతతో సమస్య వచ్చింది. ఆ తర్వాత మళ్లీ రికార్డ్ స్థాయిలో వడ్లు సేకరించినం. ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకుంటున్నాం." అని మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

## కూడా చైర్మన్ సుధారాణిని కలిసిన నరిగె శ్రీను



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా గుండు సుధారాణి నియమితులయ్యారు ఈ సందర్భంగా సుధారాణిని సోమవారం రోజున వరంగల్ జిల్లా కురుమ సంఘం నాయకులు నరిగె శ్రీను కురుమ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు.

## హైదరాబాద్‌లో ఉద్రిక్తత.. అసెంబ్లీ' ముట్టడికి యత్నించిన కరీంనగర్ జిల్లా బిజెపి నేతలు..

(కరీంనగర్)

రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ "ఫీజు బకాయి – బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు ఆధ్వర్యంలో సోమవారం రోజున హైదరాబాదులో ఉండ తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అసెంబ్లీ ముట్టడి కోసం కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులను పోలీసులు అడ్డుకుని ముందస్తు అరెస్టులు చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తో పాటు మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, కరివేద మహిపాల్ రెడ్డి , పుప్పాల రఘు , బల్బీర్ సింగ్, అడిచెర్ల రాజు , యువర్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెడ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సంఘ నరేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు రాజిరెడ్డి, అనిల్ , చింతం శ్రీనివాస్, హరీష్ , దళిత మూర్చ నాయకులు అనిల్ లతో పాటు పలువురు ముఖ్య నాయకులను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ప్రభుత్వ నిరంకుశత్వానికి ఈ అరెస్టులే నిదర్శనం

బీజేపీ నేతల అక్రమ అరెస్టులపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అణచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సుమారు ?15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడం వల్ల లక్షలాది



మంది నిరుపేద విద్యార్థులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ప్రభుత్వానికి బకాయలు చెల్లించే ఉద్దేశం ఉందా లేదా అని వారు ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని, విద్యార్థుల బకాయిలన్నీ పూర్తిగా చెల్లించే వరకు తాము వెనకడుగు వేసే ప్రసక్తి లేదని , బీజేపీ లడాయి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

కరీంనగర్లో అసెంబ్లీ కో కన్వీనర్ గుర్రం వెంకటేష్ గౌడ్ అరెస్ట్...

చలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదరాబాద్ తరలి వెళుతున్న ఫీజుల బకాయి.. బిజెపి లడాయి కరీంనగర్ అసెంబ్లీ కో కన్వీనర్ గుర్రం వెంకటేష్ గౌడ్ ను కరీంనగర్ పోలీసులు అరెస్టు చేసి , స్టేషన్ కు తరలించారు . ఈ సందర్భంగా గుర్రం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతుకులను అణిచివేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. విద్యార్థులకు న్యాయంగా ఇవ్వాల్సిన ఫీజు బకాయిలు చెల్లించకుండా, కాంగ్రెస్ సర్కార్ దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేసేందుకు బిజెపి చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడితే పోలీసులు అక్రమంగా అరెస్టు అరెస్టు చేయించడం ప్రభుత్వానికి తగదన్నారు.

## ఇది శాసన సభా..

## లేక కౌరవ సభా? : హరీశ్‌రావు

(హైదరాబాద్)

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో తమ పార్టీ ఎమ్మెల్యేలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీలోకి రాకూడదనే ఇలాంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షం లేకుండానే చర్చ జరపాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

"కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ టీషర్టులు ధరించి పార్లమెంట్‌కు వెళ్లారు. వారు పార్లమెంట్‌కు టీషర్టులతో వెళ్లినప్పుడు.. మేం అసెంబ్లీకి అలా వెళ్లకూడదా..? నల్ల టీషర్టులపై ఏముంది.. ప్రభుత్వం హామీలు అమలు చేయాలని మాత్రమే ఉంది. నిరసనలు తెలిపే హక్కు మాకు ఉంది. సునీతా లక్ష్మారెడ్డి చీర లాగితే ఊరుకోవాలా..? మా ఎమ్మెల్యేల గొంతు నొక్కితే చూస్తూ ఉండాలా..?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు. "తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో ఈ రోజు బ్లాక్ డే. ఇది శాసన సభా.. లేక కౌరవ సభా?. సునీతమ్మ




చీర లాగిన, సబితమ్మ గొంతు నొక్కిన ఖాకీలను వదలం. జగదీశ్‌రెడ్డిని కింద పడేసిన వారు సప్త సముద్రాల అవతల ఉన్నా వదలం. కేటీఆర్ చేయి, ముఖం మీద గీరుకుపోయింది. ఆస్పత్రికి కూడా తీసుకెళ్లకుండా మమ్మల్ని అడ్డుకుంటారా..? వీటన్నింటికీ రేవంత్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు" అని హరీశ్‌రావు హెచ్చరించారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ కళా రత్న అవార్డు అందుకున్న రవి..

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

తెలంగాణ 33 జిల్లాల పరిధిలోని వారికి నిర్వహిం చిన పద్మశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ కళా రత్న అవార్డు ను ఉర్సు , కరీమాబాద్ ప్రాంతానికి చెందిన ఆమంచ రవి చిత్రలేఖనంలో అవార్డు ను ఎస్వీఎస్ కన్వెన్షన్ హాల్ భీమారం హనుమ కొండ నందు జరిగిన కార్య క్రమంలో సోమవారం అందు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గుండు సుధారాణి హాజరయ్యారు. అనంతరం అవార్డు గ్రహీత లు సుధా రాణి చేతుల మీదుగా అందుకున్నారు. పురస్కారాన్ని అందుకున్న ఆమంచ రవికి ఉర్సు కరీమాబాద్ ప్రజలు అభినందనలు తెలిపారు.



# సిఎంఆర్ బకాయి పడ్డ రైస్ మిల్లర్లపై ఉక్కు పాదం మోపాలి

## డిఫాల్ట్ రైస్ మిల్లర్ల ఆస్తులను రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద జప్తు చేయాలి

## తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్



**ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్**

కోట్ల రుపాయల విలువైన కస్టం మిల్లింగ్ రైస్ (సిఎం ఆర్) బకాయి పడ్డ డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రాష్ట్ర ప్రభు త్వం తక్షణమే ఉక్కు పాదం మోపాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. రైస్ మిల్లర్లకు సివిల్ సప్లై శాఖ కేటాయించిన కస్టం మిల్లింగ్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖకు రైస్ మిల్లర్లు సకాలంలో తరలిం చాలని అనేకసార్లు గడువు విధించి ఆదేశాలు జారీ చేసినప్పటికీ నేటి వరకు సీఎంఆర్ ను సివిల్ సప్లై సంస్థకు తరలించకుండా తీవ్ర జాప్యం చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్న రైస్ మిల్లర్లపై తక్షణమే ఉక్కు పాదం మోపాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కస్టం మిల్లింగ్ రైస్ కోసం ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని పలువురు రైస్ మిల్లర్లు పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లు క్వింటాల్ ధాన్యానికి 67 కిలోల బియ్యాన్ని కస్టం మిల్లింగ్ రైస్ కింద భారత ఆహార సంస్థ ఎఫ్ సి ఐ కి తిరిగి ఇవ్వాలని, కానీ కొందరు మిల్లర్లు నేరుగా ధాన్యాన్ని అమ్మేసుకుంటే, మరికొందరు బియ్యంగా మార్చి పక్కదారి పట్టిస్తు న్నారని ఆరోపించారు. డిఫాల్ట్ రైస్ మిల్లర్లుగా గుర్తించబడ్డ ఆయా మిల్లుల ఆస్తులను అమ్మి వేయ కుండా, ఇతరుల పేర్ల పైకి బదలాయించే అవకాశం లేకుండా ముందు జాగ్రత్తగా రిజిస్ట్రేషన్ శాఖను అప్ర మత్తం చేయాలన్నారు. ఎఫ్ సి ఐ ని మోసం చేస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోకుండా, వారితో కుమ్మక్కైన అధికారులపై శాఖపరమైన చర్యలను తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోతంగల్‌లో మోగిన గులాబీ రణభేరి..

## కాంగ్రెస్ వెయ్యి రోజుల మోసంపై బిఆర్ఎస్ ఫైర్..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై బిఆర్ఎస్ అధినేత కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా మోగుతున్న సమరభేరి పోతంగల్ కు చేరింది పోతంగల్ లో గులాబీ శ్రేణులు రణభేరి పేరుతో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలతో కూడిన భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, ఒక్క హామీ అయినా నెరవేరిందా అంటూ నిలదీశారు వంద రోజుల్లో స్వర్గం అని వెయ్యి రోజులు నరకం చూపించారు ఈ సందర్భంగా స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ వంద రోజుల్లో అన్నీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వెయ్యి రోజులైనా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు ఇది వెయ్యి రోజుల పాలన కాదు వెయ్యి రోజుల దగా అని మండిపడ్డారు..

కేటీఆర్ తెలంగాణ భవన్ లో విడుదల చేసిన చార్జ్ షీట్ ను ప్రస్తావిస్తూ, పదేళ్లలో కెసిఆర్ కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా ఉన్న తెలంగాణను కాంగ్రెస్ చేతిలో పెడితే అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో రోజుకో కుంభకోణం, కమీషన్ల పాలన నడుస్తోందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో ఎం ఏ హకీం మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో మొదటి కాన్పు లో ఆడపిల్ల



పుడితే తాత కానుకగా బాలింతకు చీర, పుట్టిన పాపకు డ్రస్సు, చెప్పులు, కిట్, 5000 రూపాయలు కానుక, ఇస్తానని చెప్పారు ఈ సందర్భంగా గులాబీ నేతలు రైతు భరోసా ఏమైంది రూ 2 లక్షల రుణమాఫీ ఏమైంది 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి అంటూ ప్రజల్లోకి తీసుకెళ్లారు కాంగ్రెస్ నేతలు మాత్రం వెయ్యి రోజుల సంబరాలు జరుపుకుంటుంటే, బయట వాస్తవ పరిస్థితి వేరేలా ఉందని, ప్రజలు తిరుగులేని తీర్పు కోసం ఎదురుచూస్తున్నారని బిఆర్ఎస్ శ్రేణులు స్పష్టం చేశారు. పోతంగల్ లో జరిగిన ఈ రణభేరి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుదం నవీన్ ,నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు వేసిన సర్పంచ్ శ్రీలత తిరుపతి



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మంత్రి వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు చిర్రకుంట గ్రామంలో ఇటీవల మంజూరైన దుర్గం లతా మారిశెట్టి రోజా రెండు ఇందిరమ్మ ఇళ్లకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ గ్రామ సర్పంచ్ శ్రీలత తిరుపతి ఆధ్వర్యంలో ముగ్గులు పోయడం జరిగింది. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓదెల సంపత్ రావు రావు, దుర్గం సుధాకర్ గ్రామ కార్యదర్శి రమేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావుకు అరుదైన గౌరవం

# తెలంగాణ రాష్ట్ర శాసనసభ సెంట్రల్ హాల్‌కు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు



**టి. సత్యనారాయణ గౌడ్ ప్రతేసాక్షి రిపోర్టర్ మంథని రూరల్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని శాసన సభ్యునిగా మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు నిరంతరం ప్రజా సేవలో మునిగి చివరికి ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన ఆ మహానేతకు తను చేసిన సేవలకు గుర్తింపుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో అసెంబ్లీలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి స్వర్గీయ:- దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్ హాల్" ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వారి తనయుడు ఐటి శాఖ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ అజారుద్దీన్, మరియు మంత్రులు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు. అసెంబ్లీకి సంబంధించిన ప్రత్యేక అధికారులు. శ్రీపాదరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

# క్యారెక్టర్ ఆర్టిస్ట్ జయప్రకాశ్ రెడ్డి

## సెప్టెంబర్ 8... జయప్రకాశ్ రెడ్డి వర్ధంతి

జయప్రకాశ్ రెడ్డి తెలుగు నటుడు. రాయలసీమ యాసలో ఆయన చెప్పే సంభాషణలు ప్రసిద్ధి. ఈయన ఎక్కువగా ప్రతినాయక, హాస్య పాత్రలను పోషిస్తుండే వాడు. 1946 మే 8 న కర్నూలు జిల్లా, ఆళ్ళగడ్డ మండలంలోని శిరువెళ్ళ గ్రామంలోని వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. తండ్రి సాంబిరెడ్డి సబ్ ఇన్‌స్పెక్టర్ గా పనిచేసే వాడు. నెల్లూరు లోని పత్తేకాన్ పేటలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు చదివాడు. తర్వాత నెల్లూరులోని రంగనాయకుల పేట లోని ఉన్నత పాఠశాలలో చేరాడు. పదో తరగతిలో ఉండగా తండ్రికి అనంతపురం బదిలీ అయ్యింది. అక్కడ సాయిబాబా నేషనల్ హయ్యర్ సెకండరీ స్కూల్లో ఎస్ఎస్ఎల్‌సీలో చేరాడు. చిన్నప్పటి నుంచే నాటకాలంటే ఆసక్తి ఉండేది. తండ్రి కూడా నటుడే అయినందున, ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా అందుకు అడ్డు చెప్పేవారు కాదు. తండ్రీ కొడుకులు కలిసి కూడా నాటకాల్లో నటించారు. చదువులోనూ ముందుండే వాడు. డిగ్రీ తర్వాత ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకుని గణితం ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరాడు.

అనంతపురం లోని పాఠశాలలో చదివేటపుడు అక్కడి టీచర్లందరూ ఆచార్యులే. గుండాచారి అని సైన్స్ టీచర్ కల్చరల్ యాక్టివిటీస్‌కి హెడ్‌గా పని చేసేవారు. కళలపై ఆయనకున్న అభిమానం ఇతనిపై చాలా పని చేసింది. ఒకరోజు ఆయన, స్నేహితుడు 'దుర్యోధన గర్వ భంగం' అనే నాటికలో పద్యాలు, డైలాగులు బట్టీ కొట్టేసి ఆయన దగ్గరకెళ్లి టపటపా అప్ప చెప్పాడు. ఎక్కడ తేడా వచ్చిందో తెలీదు. ఆయన చాలా కోపంగా 'మళ్లీ నాటకాల పేరెత్తితే తన్నేస్తాను వెధవల్లారా అంటూ అరిచాడు. ఆయన స్నేహితుడు లైట్‌గా తీసుకున్నాడు గానీ.. జయప్రకాష్ మాత్రం చాలా ఫీలయ్యాడు. మూడురోజులు బెంగ పెట్టు కున్నాడు. ఆ బాధ, కసి కారణంగానే నటనను వృత్తిగా స్వీకరించాలని ధృఢ నిర్ణయం తీసుకున్నాడు. ఒకసారి జయ ప్రకాష్ రెడ్డి నల్గొండలో గప్ చుప్ అనే నాటకాన్ని ప్రదర్శిస్తుండగా దాసరి నారాయణరావుకు ఆయన నటన నచ్చి, నిర్మాత రామా నాయుడుకు పరిచయం చేశాడు. అలా ఈయన 1988లో విడుదలైన "బ్రహ్మపుత్రుడు" చిత్రంతో తెలుగు సినీరంగానికి పరిచయ మయ్యాడు. అయితే 1997 లో విడుదలైన "ప్రేమించుకుందాం రా" చిత్రం ప్రతి నాయకునిగా మంచి పేరు తీసుకుని వచ్చింది. తరువాత బాలకృష్ణ కథా నాయకుడిగా వచ్చిన సమరసింహా రెడ్డి, నరసింహ నాయుడు లాంటి విజయవంతమైన సినిమాల్లో కూడా ఇలాంటి పాత్రతోనే ప్రేక్షకులను మెప్పించాడు.

వరల్డ్ ఫేమస్ లవర్ (2020); సిల్లీ ఫెలోస్ (2018); అమర్ అక్బర్ ఆంటోని (2018)"; విజేత (2018);

ఎమ్ఎల్ఏ (2018); నేనే రాజు నేనే మంత్రి (2017); రాధ (2017);

హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామయ్య (2017); సుప్రీమ్ (2016);




ఇంట్లో దెయ్యం నాకేం భయం (2016); మీలో ఎవరు కోటీశ్వరుడు (2016); పండగ చేస్కో (2015); జేమ్స్ బాండ్ (2015); సౌఖ్యం (2015); ప్రతినిధి (2014); గలాట (2014); జంప్ జిలాని (2014); ఎదురులేని అలెగ్జాండర్ (2014); షాడో (2013); అడ్డా (2013);

నిప్పు (2012); దేవరాయ (2012); ప్రస్థానం (2010); బ్రహ్మలోకం టు యమలోకం వయా భూలోకం (2010); ఆలస్యం అమృతం (2010); కిక్ (2009); కింగ్ (2008); రెడీ (2008); ఆట (2007); విక్రమార్కుడు (2006);

ఛత్రపతి (2005); ఎవడిగోల వాడిదే (2005); ఎంజాయ్ (2004); కబడ్డీ కబడ్డీ; ఆయుధం (2003); చెన్న కేశవరెడ్డి (2002); లాహిరి లాహిరి లాహిరిలో (2002); నరసింహ నాయుడు; అల్లరి రాముడు (2002); ఆనందం;

అడవి చుక్క (2000); ప్రేమించు కుందాం రా (1997); నీకోసం (1999); చిత్రం భళారే విచిత్రం (1992); బ్రహ్మ పుత్రుడు (1988) (తొలి చిత్రం) లలో విభిన్న పాత్రలు ఆయనకు పేరు తెచ్చి పెట్టాయి. గత ఏడాది సెప్టెంబర్ 8న జయప్రకాష్ రెడ్డి ఆకస్మిక మరణంతో తెలుగు సినిమా లోకం ఒక విలక్షణ నటుడిని కోల్పోయింది. ధర్మపురి క్షేత్రస్త శ్రీ లక్ష్మి నరసింహ నాట్య మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో 2016 మార్చి 5న ప్రదర్శించిన వీర పాండ్య కట్ట బొమ్మన చారిత్రక నాటకాన్ని ఆసాంతం చూసిన జయప్రకాష్ రెడ్డి, నాటకం అయినాక స్టేజీ పైకి వెళ్ళి, తనూ ఈ నాటకంలో చాలా సార్లు ఎట్టప్ప విలన్ పాత్రలో నటించానని, ప్రేక్షకులకు వివరించి కట్ట బొమ్మన నాటకంలోని కళాకారులను ఒక్కొక్కరిని అభినందించిన నేపథ్యాన్ని కళాకారులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

**సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి**

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల ప్రారంభం

## కేంద్ర విధానాలతో దేశం తీవ్ర సంక్షోభంలోకి

## ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్

## ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యానికి కేంద్రం కుట్ర : చాడ వెంకటరెడ్డి

**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో దేశం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడుతోందని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ ఆరోపించారు. వ్యవసాయ సంక్షోభం రోజురోజుకూ తీవ్రమవుతుండగా నిరుద్యోగం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో సోమవారం ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభల ప్రతినిధుల సభ ఘనంగా ప్రారంభమైంది. మహాసభల ప్రారంభ సూచికగా అమరవీరుడు మాదన నారాయణ స్మారక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ జెండాను అమర్‌జీత్ కౌర్ ఎగురవేశారు. అనంతరం అమరవీరుల స్మారక స్తూపాన్ని మహాసభల చీఫ్ ప్యాట్రన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు.

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ యూసుఫ్ అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ స్వాగతోపన్యాసం చేశారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్నారు

అమర్‌జీత్ కౌర్ మాట్లాడుతూ మోదీ పాలనలో లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఆరోపించారు. ప్రభుత్వ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు నిధులు తగ్గిస్తూ కార్పొరేట్లు, విదేశీ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. విద్య ఖరీదై సాధారణ, పేద కుటుంబాల పిల్లలు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు.

ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు విద్యావంతులకు 'అర్బన్ నక్సల్స్' అనే ముద్ర వేస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో దేశ సహజ వనరుల ఆధారంగా పరిశ్రమలు స్థాపించి పేదరికం, నిరుద్యోగాన్ని నిర్మూలించాలనే లక్ష్యానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం జాతీయ ఆస్తులను బడా కార్పొరేట్లు, విదేశీ కంపెనీలకు అప్పగిస్తోందని ఆరోపించారు.

దేశంలోని మెజారిటీ కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనాలు, సామాజిక భద్రత, పెన్షన్ వంటి సౌకర్యాలు లేవన్నారు. ఆర్టీసీ వంటి రంగాల్లో ఉద్యోగులు 12 నుంచి 14 గంటలు పనిచేస్తున్నా వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాలతో ఉద్యోగ భద్రత కరువైందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులను హరించి, ట్రేడ్ యూనియన్లను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా నోయిడా, మనేసర్, గుర్గావ్ తదితర ప్రాంతాల్లో ఆందోళన చేసిన కార్మికులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడాన్ని ఏఐటీయూసీ ఖండిస్తోందన్నారు. కార్మికులంతా ఐక్యంగా హక్కుల పరిరక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తున్నారు

మహాసభల చీఫ్ ప్యాట్రన్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనేక హామీలతో మూడుసార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురిచేసే విధంగా




కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కార్పొరేట్ దిగ్గజాలతో కేంద్ర ప్రభుత్వం చేతులు కలుపుతోందని ఆరోపించారు.

ప్రభుత్వ విధానాలను వామపక్షాలు, కార్మిక వర్గం చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మార్పు కోసం 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ఇటీవల ఢిల్లీలో సీపీఐ భారీ సభ నిర్వహించిందన్నారు. శ్రమను నమ్ముకుని జీవించే కార్మిక వర్గానికి కల్పతరువుగా నిలిచేలా ఏఐటీయూసీ నాయకత్వం పనిచేయాలని ఆకాంక్షించారు. 106 ఏళ్లుగా కార్మికుల కోసం పోరాటాలు సాగిస్తున్న ఏఐటీయూసీ నాయకత్వానికి అభినందనలు తెలిపారు.


భవిష్యత్ ఉద్యమాలకు దిక్సూచి

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కార్మిక ఉద్యమ చరిత్ర, భౌగోళిక పరిస్థితులు, కార్మిక సంఘాల నిర్మాణం, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో సమగ్రంగా చర్చ జరగాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక విధానాలను సమీక్షించి భవిష్యత్ ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో చేపట్టే కార్మిక ఉద్యమాలకు ఈ మహాసభ దిక్సూచిగా నిలవాలని, 33 జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు బలమైన ప్రతిజ్ఞ చేసి పోరాటాలకు సమరశంఖం పూరించాలని పిలుపునిచ్చారు.

మహాసభకు సౌహార్ద సందేశాలు అందించిన ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య డిప్యూటీ జనరల్ సెక్రటరీ సి. శ్రీకుమార్, ఏఐటీయూసీ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, సీఐటీయూ, హెచ్ఎంఎస్, టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శులు పాలడుగు భాస్కర్, ఉపేందర్, సూర్యం మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు అవసరమన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను తిప్పికొట్టేందుకు అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం ప్యాట్రన్ కలవేన శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు వి.ఎస్. బోస్, గౌరవాధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం. నర్సింహ, ఉపాధ్యక్షులు కె. యేసురత్నం, బి. చంద్రయ్య, పి. ప్రేమ్‌పావని, రాష్ట్ర కార్యదర్శులు ఎన్. కరుణకుమారి, ఎస్. విలాస్, సింగు నర్సింహారావు, బి. వెంకటేష్, పల్లా దేవేందర్‌రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, వై. ఒమయ్య, నారాటి ప్రసాద్, మేకల శ్రీనివాస్‌రావు, ఓరుగంటి యాదయ్య, ఎం.డి. ఇమ్రాన్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారా? వ్యాధా?



ప్రపంచంలో ప్రతి సంస్కృతి, నాగరికత మనిషికి సంక్రమించే వ్యాధులకు ఏదో రకమైన మూఢనమ్మకాలను ఆపాదిస్తూ ఉంటుంది. పూర్వకాలంలో ఈ వ్యాధుల గురించి శాస్త్రీయ అవగాహన లేనప్పుడు, వ్యాధులు దేవతల యొక్క కోప, ప్రకోపాలని భావించే వాళ్ళు. ఆ దేవతలను ప్రసన్నం చేసుకుంటే వ్యాధి తగ్గుతుందని భావించి అందుకోసం బలులిచ్చి, పూజలు, జాతరలు చేసేవాళ్లు (ఇప్పటికీ జాతరలు చాలా చోట్ల జరుగుతూనే ఉన్నాయి). తరం నుండి మరో తరానికి వారసత్వంగా వచ్చేసరికి నమ్మకాలు ప్రబలి కొండొకచో మూఢ నమ్మకాలుగా తయారవుతాయి. ఈ నమ్మకాలు ప్రజలలో ఒక భాగం అవుతాయి. మన భారతదేశంలో విస్తారమైన నమ్మక వ్యవస్థ నిర్మించబడి ఉంది. రకరకాల వ్యాధుల గురించి రకరకాల నమ్మకాలు ఉన్నాయి. అలాంటి నమ్మకాలలో ఇప్పటికి కూడా ప్రబలంగా, సజీవంగా ఉన్న వ్యాధి చికెన్ పాక్స్ (అమ్మవారు).

ఈ చికెన్ పాక్స్ వ్యాధిని 'అమ్మ పోయడం, అమ్మోరు పోయడం, అమ్మ తల్లి వచ్చింది, అమ్మోరు, ఆటలమ్మ, చిన్నమ్మ వారు, శీతాలమ్మ, మాత' ఇలా రకరకాల పేర్లతో అనేక ప్రాంతాలలో అమ్మవారి ప్రభావంగా భావిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మూఢనమ్మకాలతో ఈ చికెన్ పాక్స్ ముడిపడి ఉంది. కానీ ప్రపంచంలో ఎక్కడా లేనన్ని అపోహలు మన దేశంలో ఈ చికెన్ పాక్స్ చుట్టూ అల్లుకొని ఉన్నాయి. మారెమ్మ, గంగమ్మలతో ముడివడి చికెన్ పాక్స్ ఆ మాతకు, తల్లికి వచ్చిన కోపంగా భావిస్తారు ('అమ్మోరు' సినిమాలో మీరు చూసే ఉంటారు). ప్రకృతిని ఆరాధించడం సర్వసాధారణం. కానీ ప్రతి సమస్యని, అనారోగ్యాన్ని కూడా నమ్మిన దేవతలతో ముడిపెట్టి చూడడం సాధారణమైపోయింది. ఈ వ్యాధి వైరస్ అనే విషయం చదువుకున్న వారికి తెలిసినా చాలామంది పసుపు నీళ్లు, పత్యాలు అని పాటిస్తూ ఉంటారు (పుస్తకాల్లో, పాఠాల్లో అది వైరస్. ఇంట్లో అయితే అమ్మవారు అది సంగతి, అదీ భయం). పల్లెల్లో అమ్మవారికి కోడిని బలి ఇవ్వడం, వ్యాధి సోకిన పిల్లలకైతే తల్లిపాలు ఇవ్వకపోవడం, పోత పాలు పట్టడం, చెవుల్లో ముక్కుల్లో నూనె చుక్కలు వేయడం, తీర్థాలు పసుపు నీళ్లు పట్టడం, వేపాకు ముద్దలు తినిపించడం లాంటివి చేస్తూ ఉంటారు.

పూజలు, బలులు, ఉపవాసాలు, జాగారాలు, దిష్టి తీయడం ఈ తతంగంలో భాగమే. చికెన్ పాక్స్ వచ్చినప్పుడు దద్దుర్లు దురద పెడుతూ ఉంటుంది. రోగిని పచ్చి వేపాకుపై పడుకోబెడితే దురద ఇంకా ఎక్కువవుతుంది. వ్యాధి సోకిన వారికి అమ్మవారి పేరుతో రోజుల తరబడి స్నానం చేయకపోతే నీటి బుడ్డలలో బ్యాక్టీరియా చేరి మరింత ప్రమాదంగా మారుతుంది. చికెన్ పాక్స్‌ని ఆటలమ్మవారు, చిన్నమ్మవారు అంటారు కదా, ఆటలాడుతే పోతుందిలే అనుకుంటారు. మూఢనమ్మకాలతో వైద్యం చేయించకపోతే ఇతర సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు బిడ్డ మరణించే ప్రమాదం కూడా ఉంది. చికెన్ పాక్స్ సాధారణంగా పిల్లల్లో కంటే పెద్దవాళ్లలో తీవ్రంగా ఉంటుంది. ఓ మోస్తరుగా పసుపు యాంటిసెప్టిక్‌గా ఉపయోగపడుతుంది. కానీ దురద నుండి ఉపశమనం ఇవ్వదు. ఈ వ్యాధి సోకినప్పుడు శరీరం, చర్మం, పక్క బట్టలను శుభ్రంగా ఉంచుకోవాలి. జ్వరానికి, దురదకు వైద్యులు సూచించిన మందులను వాడాలి. పిల్లల గోళ్లు కత్తిరించి, పలుచని బట్టలు చేతికి చుడితే వాళ్ళు గోకేసుకోకుండా ఉంటారు. తేలికగా అరిగే బలవర్ధకమైన ఆహారం వ్యాధి సోకిన వారికి ఇవ్వాలి. అంతేగాని ఉపవాసం ఉండకూడదు.

శాస్త్రం ఏం చెప్తుంది అంటే ఈ చికెన్ పాక్స్ 'వరిసెల్లో జోస్టర్ వైరస్' వల్ల కలిగే అంటువ్యాధి. ఈ వ్యాధి సోకినప్పుడు చిన్న దురద బొబ్బలను ఏర్పరిచే చర్మపు దద్దుర్లు ఏర్పడతాయి. అవి చర్మాన్ని కప్పివేస్తాయి. ఛాతీ, వీపు, ముఖంపై ప్రారంభమవుతుంది. తర్వాత శరీరంలోని మిగిలిన భాగాలకు వ్యాపిస్తుంది. దద్దుర్లతో పాటు జ్వరం, అలసట, తలనొప్పి వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. ఐదు రోజుల నుంచి ఈ ఏడు రోజులు వరకు దీని ప్రభావం ఉంటుంది.

ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తి నోటి నుండి వెలువడే తుంపర్ల ద్వారా, శరీరంపై ఉన్న నీటి పొక్కుల స్రావాల ద్వారా పక్క నున్న వారికి ఈ వైరస్ వ్యాపిస్తుంది. ఎండిపోయి చెక్కు కట్టిన చర్మం వల్ల హాని లేదు. ఇలాగా ఈ అంటి వ్యాధి పట్ల జాగ్రత్త వహించి సరైన చికిత్స చేయించాలి. అభివృద్ధి చెందిన దేశాల లో చికెన్ పాక్స్‌కి వ్యాక్సిన్లు 1990లో వాడకంలోకి వచ్చింది. గత పదేళ్లుగా మనం దేశంలో కూడా వారిసెల్లో వ్యాక్సిన్ వాడుకలోకి వచ్చింది. ప్రభుత్వాలు ఉచిత టీకాల జాబితాలో దీనిని చేర్చకపోయినా విరివిగా అందుబాటులో ఉంది.

ఈ అమ్మవార్ల గురించి మరొక విషయం మీకు చెప్పాలి. నా చిన్నప్పుడు అంటే దాదాపు 1976 ప్రాంతంలో మా ఊర్లో గోడల పైన స్టెన్సిల్ కటింగ్ రేకు ఫ్రేములపై నీలిమందు రంగు పూసి ఓ ప్రకటనను గోడలపై రాశారు. పూర్తి ప్రకటన గుర్తు లేకపోయినా విషయం గుర్తుంది. అదేమిటంటే "పెద్దమ్మ వారు.. మసూచి ఆనవాళ్లు తెలిపిన వారికి వెయ్యి రూపాయల బహుమతి" అని. అదేదో ఆనవాళ్లు కనిపెట్టేసి, చెప్పేసి ఆ బహుమతి ఏదో నాకే వస్తే బాగుండునని ఆశ నాకు కలిగింది. కొన్నాళ్ళకి ఆ బహుమతిని పది వేల రూపాయలు దాకా పెంచారు (ఎంత పొగరు వీళ్లకు?! అనుకున్నా. అది పొగరు కాదని, సైన్స్ ఇచ్చిన భరోసా అని తర్వాత అవగాహన కలిగింది). అప్పట్లో "ఆ పెద్దమ్మ వారు ఎవరో, మాకు ఎవరికి కనిపించకుండా ఎక్కడ దాక్కున్నారో?? 'ఏదో నాకు గాని నా స్నేహితులకు గాని ఆ మాటకొస్తే మా ఊరిలో ఎవరికీ దొరకలేదు. బహుమతి కూడా అందలేదు. అది వేరే సంగతి అనుకోండి.

తర్వాత తర్వాత తెలిసింది. పెద్ద అమ్మవారు అంటే అతి భయంకరమైన అంటు వ్యాధి అయిన "మసూచి" అని (పెద్దమ్మవారు, స్ఫోటకం, స్మాల్ పాక్స్ అని కూడా అంటారు). ఆ "పెద్ద అమ్మవారిని" ఈ భూమండలం నుండి తొలగించారని, నిర్మూలించారని, ఇకపై ఆ వ్యాధి ఎవరిని బాధించదని తెలిసింది.

దాదాపు మూడు వేల సంవత్సరాలుగా ప్రపంచాన్ని గడగడలాడించి, కోట్ల మందిని పొట్టను పెట్టుకున్న "మసూచి" (స్మాల్ పాక్స్) అంటువ్యాధి నిరోధించడానికి డాక్టర్ ఎడ్వర్డ్ జెన్నర్ 1796లో వ్యాక్సిన్‌ను కనుగొన్నారు. ఆ వ్యాక్సిన్ గురించి పూర్తిగా ప్రజలకు అర్థమై, అవగాహన చేసుకొని, నమ్మకం పెంచుకొని, వ్యాక్సిన్ అందుబాటులో వచ్చి, అందరూ వ్యాక్సిన్ తీసుకొని ఆ వ్యాధిని పూర్తిగా తొలగించడానికి దాదాపు 200 ఏళ్లు పట్టింది. అంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత 1980లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) భూమిపై మసూచి వ్యాధి పూర్తిగా తొలగి పోయిందని ప్రకటించింది. అంటే ఇకపై భూమిపై ఎవరికి మసూచి వచ్చే అవకాశం లేదన్నమాట.

ఇలాగే రానున్న కాలంలో చికెన్ పాక్స్‌ను కూడా ఈ భూమిపై నుండి పంపించవచ్చు. కాబట్టి ఇవన్నీ వ్యాధులే తప్ప అమ్మవారి కోపతాపాలు, ఆటలు కాదని ప్రజలు గ్రహించాలి.

మతాధిపతులైనా, పీఠాధిపతులైనా, బాబాలైనా జబ్బు వస్తే డాక్టర్ని సంప్రదించాలి తప్ప మంత్రాలు, తాయెత్తులు, పూజలతో, పవిత్ర జలాలతో, ప్రార్థనలతో, యజ్ఞ యాగాదులతో ఎవరూ నయం చేయలేరని చరిత్ర నిరూపించింది. 'కరోనా' దాన్ని మరొకసారి బల్లగుద్ది ప్రపంచానికి చాటి చెప్పింది.

# 'తులసి'తో జ్ఞాపకశక్తి మెరుగు

**జీవన క్రియల పెంపు**

**ఒత్తిడి తగ్గించడంతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది**

**గుండెపోటు రిస్క్ తగ్గుదల**

**'అమెరికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' వెల్లడి**




**భారతీయులు పవిత్రంగా భావించే 'తులసి' ఇప్పటికే మన దేశంలో ఆయుర్వేద ఔషధాల్లో ప్రసిద్ధి చెందింది. అయితే, మనుషుల సంపూర్ణ ఆరోగ్యానికి 'తులసి' దోహదపడుతున్నదని 'అమెరికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' తన పరిశోధనలో తేల్చింది. తులసి జ్ఞాపకశక్తిని మెరుగుపర్చడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తున్నట్టు తాజాగా వెల్లడించింది. దీంతో తులసి మొక్క ప్రాముఖ్యత గ్లోబల్ స్థాయికి చేరినట్లయింది.**

హైదరాబాద్, : తులసి వివిధ రకాల ఒత్తిళ్లను తగ్గించడంతో పాటు రద్దీ ప్రదేశాల్లో నివాసం ఉండేవారిని కాలుష్యం నుంచి కాపాడుతున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. పనిచేయడం వల్ల కలిగే శ్రమ, చలి, పెద్ద శబ్దాల నుంచి ఉపశమనం కలిగించడంతో పాటు శరీర సమతుల్యతకు తోడ్పాటు అందిస్తున్నట్టు పేర్కొంది. బీపీ, రక్తంలో చక్కెరలు, కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గిస్తున్నట్టు పరిశోధనలో తేలింది. డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతున్నదని తెలిపింది. రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడంతో పాటు లిపిడ్ ప్రొఫైల్‌ను మెరుగుపర్చడం, మానవ శరీరంలోని జీవన క్రియలను పెంపొదిస్తున్నట్టు ఆ నివేదిక వెల్లడించింది.

తులసితో మరిన్ని ప్రయోజనాలు ఇలా..: యాంటీ బ్యాక్టరీయా గుణాలు ఉన్న తులసి అనేక రకాల వైరస్‌లతో పోరాడుతున్నదని, జలుబును నివారించడంతోపాటు హ్యాండ్ శానిటైజర్, మౌత్ వాష్‌గా పనిచేస్తున్నట్టు ఆ పరిశోధనలో వెల్లడైంది. యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా రోగాల బారిన పడకుండా కాపాడుతున్నదని నివేదిక పేర్కొంది. మనిషి సానుకూల దృక్పథంతో ఉండేందుకు, ఆందోళన, డిప్రెషన్‌కు గురికాకుండా పనిచేస్తున్నట్టు తెలిపింది. మనిషిలో ఒత్తిడిని తగ్గించేందుకు మెదడులోని రసాయనాలైన డొపమైన్, సెరొటొనిన్‌ను బ్యాలెన్స్ చేస్తున్నట్టు నివేదిక స్పష్టం చేసింది. మన దైనందిన జీవనంలో రేడియషన్ల వల్ల కలిగే నష్టం నుంచి మన శరీరాన్ని రక్షించడంలో తులసి సహాయపడుతుందని, హాని కలిగించే పదార్థాల నుంచి కాపాడటంలో భాగంగా కాలేయ ఎంజైమ్‌ల ఉత్పత్తికి తోడ్పాటునందిస్తున్నట్టు నివేదిక వెల్లడించింది. ఈ చర్యతో మన శరీరంలో డీఎన్ఏకు కలిగే నష్టాన్ని తగ్గించి జీవకణాల ఆరోగ్యానికి బాసటగా నిలుస్తున్నట్టు స్పష్టం చేసింది. తులసిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామెటరీ, యాంటీయాక్సిడెంట్ల కారణంగా గాయాలను త్వరగా తగ్గిస్తుందని పేర్కొంది. అల్సర్ నిరోధక ప్రభావాలు కలిగి ఉండటం, జీర్ణక్రియ సమస్యలు, కడుపునొప్పి, వాంతులు, విరేచనాల నుంచి ఉపశమనం కలిగిస్తున్నట్టు తెలిపింది. రక్తంలోని లిపిడ్‌ను తగ్గించడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడటంతో పాటు గుండెపోటు రిస్క్‌ను తగ్గిస్తుందని 'అమెరికా నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్' తన పరిశోధనలో వివరించింది.

# బొద్దింకలు వ్యాధుల కారకాలు

బొద్దింకల్ని చూడగానే చిరాకు పుడుతుంది. ఈ విషయం అలా ఉంచితే బొద్దింకలు ఎన్నో వ్యాధులకు కారణమవుతాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నారులు, వృద్ధులు బొద్దింకల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీటి ద్వారా వ్యాపించే కొన్ని ముఖ్యమైన వ్యాధుల గురించి తెలుసుకుని ఉండాలి. ఫుడ్ పాయిజనింగ్: అపరిశుభ్ర వాతావరణంలో తిరిగే బొద్దింకలు తాకితే మనం తాగేనీళ్ల, తినే ఆహారం కలుషితమవుతాయి. దీంతో ఫుడ్ పాయిజనింగ్ జరుగుతుంది. దీనివల్ల కడుపునొప్పి, వాంతులు, డయేరియా (అతిసారం), జ్వరం లాంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ (ఓఆర్ఎస్)తో తగ్గించుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో యాంటిబయాటిక్స్ అవసరమూ ఉంటుంది. టైఫాయిడ్: బొద్దింకల నుంచి వచ్చే వ్యాధుల్లో తీవ్రమైనది టైఫాయిడ్. ఇది సాల్మొనెల్లా టైఫి అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది. కలుషిత జలం తాగినప్పుడు, కలుషిత ఆహారం తిన్నప్పుడు ఈ క్రిమి మన శరీరాల్లో చేరిపోతుంది. తీవ్రమైన జ్వరం, బలహీనత, తలనొప్పి, కొన్నిసార్లు మలబద్ధకం, ఇంకొన్నిసార్లు డయేరియా (అతిసారం).. ఇవి టైఫాయిడ్ లక్షణాలు. క్రిమి సోకిన 12 నుంచి 72 గంటల్లో టైఫాయిడ్ లక్షణాలు కనిపిస్తాయి. తగినంత విశ్రాంతి, యాంటిబయాటిక్స్‌తో దీన్నుంచి విముక్తి పొందొచ్చు. కలరా: బొద్దింకల నుంచి వ్యాపించే మరో వ్యాధి



కలరా. అపరిశుభ్రమైన పరిసరాల కారణంగా కలరా సోకుతుంది. అతిసారం, నీళ్ల విరేచనాలు, వాంతులు మొదలైనవి దీని లక్షణాలు. డీహైడ్రేషన్ సమస్య ఉంటే ఐవీ ఫ్లూయిడ్స్, యాంటిబయాటిక్స్ అవసరమవుతాయి. పరిశుభ్రతే ప్రధానం: బొద్దింకల మూలంగా వ్యాధులు రాకూడదనుకుంటే ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఆహారంపై మూతలు పెట్టాలి. చెత్తబుట్టలను క్రమం తప్పకుండా కడిగి శుభ్రం చేస్తూ ఉండాలి. అవసరాన్ని బట్టి పెస్ట్ కంట్రోల్ చేయిస్తూ ఉండాలి. చికిత్స కంటే వ్యాధి రాకుండా నివారించుకోవడం ఉత్తమం. అనుకోకుండా బొద్దింకల వల్ల ఫుడ్ పాయిజనింగ్ లాంటి సమస్యలు, ఇతర లక్షణాలు కనిపిస్తే సత్వరమే వైద్య సహాయం పొందాలి.



# ఆవాలలో దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

ఆవాల గురించి అందరికీ తెలిసిందే. వీటిని మనం ఎంతో కాలం నుంచే వంట ఇంటి పోపు దినుసులుగా ఉపయోగిస్తున్నాం. ఆవ పిండిని ఊరగాయల తయారీలో ఉపయోగిస్తారు. అయితే ఆవాలను కేవలం వంటల్లో ఇలా ఉపయోగిస్తారు కానీ అవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం ఎన్నో ఉన్నాయి. ఆవాల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఆవాల్లో మెగ్నిషియం, క్యాల్సియం, మాంగనీస్, జింక్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, ఫైబర్ ఉంటాయి.

ఆవాలు ఘాటైన వాసనను కలిగి ఉంటాయి. వీటిని ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. ఆరోగ్య పరంగా ఆవాలు మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. ఆవాలలో ఫైటో న్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ప్రతి 100 గ్రాముల ఆవాల్లో సుమారుగా 9.82 మిల్లీ గ్రాముల టోకోఫినా ల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది విటమిన్ ఇ లా పనిచేస్తుంది.

**గుండె ఆరోగ్యంగా..:** ఆవాలలో ఉండే టోకోఫినాల్ వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కనుకనే ఆవనూనెను వంటల్లో ఉపయోగించాలని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు, ఇది గుండెకు సంరక్షణను అందిస్తుంది. గుండె పోటు రాకుండా చూస్తుంది. ఆవాల్లో సెలీనియం అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఊపిరితిత్తుల సమస్యలను, వాపులను తగ్గిస్తుంది. పోపు దినుసులుగా ఆవాలను ఉపయోగిస్తే అవి ఆకలిని పెంచుతాయి. ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేట్లు చేస్తాయి. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం వంటి సమస్యలు ఉన్నప్పుడు మరుగుతున్న నీళ్లలో చిటికెడు ఆవాల పొడి, తగినంత తేనె వేసి ఇస్తే సమస్యలు నియంత్రణలో ఉంటాయి. ఆవాల్లో క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే గుణాలు ఉంటాయి.

**పాదాల నొప్పులకు..:** ఆవాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఆవాలను దంచి వాపు ఉన్న ప్రదేశంలో వేసి కట్టులా కడుతుంటే నొప్పులు, వాపులు తగ్గుతాయి.

ముఖ్యంగా గౌట్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అర బకెట్ వేడి నీటిలో ఒక టీస్పూన్ ఆవాల పొడి వేసి కాళ్లను కొద్ది సేపు అందులో ఉంచాలి. దీంతో పాదాల నొప్పులు తగ్గుతాయి. తెల్ల ఆవనూనె చర్మ రంగును మెరుగు పరుస్తుంది. దీన్ని శరీరానికి బాగా పట్టించి మర్దనా చేయాలి. కాసేపు అయ్యాక స్నానం చేయాలి. తరచూ ఇలా చేస్తుంటే చర్మం మంచి రంగును పొందుతుంది. చర్మానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది.

**సమృద్ధిగా పోషకాలు..:** కొబ్బరినూనెలో ఆవనూనెను కలిపి శిరోజాలకు రాస్తుండాలి. దీంతో అన్ని రకాల జుట్టు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలడం తగ్గుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి.

ఆరోగ్యంగా ఉంటాయి. జుట్టు చిట్లడం తగ్గుతుంది. చుండ్రు నుంచి బయట పడవచ్చు.

100 గ్రాముల ఆవాలలో తేమ 6.5 గ్రాములు, పొటాషియం 20.3 మిల్లీగ్రాములు, కొవ్వులు 39.7 గ్రాములు, ఫైబర్ 4.8 గ్రాములు. పిండి పదార్థాలు 23.8 గ్రాములు, క్యాల్షియ 490 మిల్లీగ్రాములు, ఫాస్ఫరస్ 700 మిల్లీగ్రాములు, ఐరన్ 7.9 మిల్లీగ్రాములు, టోకోఫినాల్ 9.82 మిల్లీగ్రాములు ఉంటుంది. 100 గ్రాముల ఆవాలతో మనకు సుమారుగా 540 క్యాలరీల శక్తి లభిస్తుంది. ఆవాల ద్వారా మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలిగే మాట వాస్తవమే అయినప్పటికీ వేడి శరీరం ఉన్నవారు వీటిని తీసుకోరాదు. ఆవాలను చాలా తక్కువ మోతాదులో వాడుకుంటే ఎక్కువ ఫలితం పొందవచ్చు.

# మంచి ఆలోచనలే శ్రీరామరక్ష..

చెడు వ్యసనాలు వదిలి నిర్మల మనస్సుతో ఉన్నంత కాలం మనలను ఏ మలినం ఆవరించదు. ఓ రకంగా నిర్మలమైన మనస్సు ఆరోగ్యానికి హేతువు. మన మనస్సు చేసే మంచి ఆలోచనలతోనే మన దేహం కూడా అదుపులో ఉంటుంది. ఆరోగ్యంగా ఉంటుంది. చెడు ఆలోచనలను మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఇకపోతే ఇది సత్యం. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే– వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలం టే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా– చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేదు.

# ఇందరమ్మ పాలనంటే మళ్లీ ఎమర్జెన్సీ రోజులే...

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వ వేయి రోజుల పాలనపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల దుస్తులతో అసెంబ్లీలోకి వెళ్తేంటే అడ్డుకుని అరెస్ట్ చేయడం, మహి ళలైన సునీత లక్ష్మా రెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలపై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ మంథని పాత పెట్రోల్ బంక్ సమీపం లోని పెద్దపల్లి కాటారం ప్రధాన రహదారిపై సోమ వారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేయి రోజులు అవకాశం ఇస్తే వేల కోట్లు సంపాదించుకున్నారని, రేవంత్‌రెడ్డి క్యాబినెట్ కూడా వేలకోట్లకు పడగలు ఎత్తారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఇంత దౌర్భగ్యమైన పాలనా అని పెద్దలు అంటున్నారని, ఆనాటి ఎమర్జెన్సీ చీకటి పాలనను మళ్లీ చూస్తున్నామని సీనియర్లు చెబుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, ప్రజా ప్రతి నిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైరాగ్యంను సన్మానించిన ఎం.వి.ఆర్ ఫౌండేషన్

**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లాకు చెందిన కవి, రచయిత విమర్శకులు శతాధిక గ్రంథ ప్రచురణ కర్త తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వైరాగ్యం ప్రభాకర్ ను నెల్లూరు లోని డియస్సార్ ఫంక్షన్ హాల్లో ముప్పవరపు లీలా కృష్ణ మోహన్ ఉద్యోగ విరమణ సభలో సోమవారం విశ్వనాథ సత్యనారాయణ జాతీయ పురస్కారంతో సన్మానించారు. కొత్త కవు లను ప్రోత్సహిస్తూ,వారి రచనలకు అక్షర రూప మిస్తూ ఎంతో మంది కవు లకు వేదికగా నిలుస్తూ ఎనభైకి పైగా సంకలనాలను వెలువరించిన వైరాగ్యం ప్రభాకర్ను మహాకవి విశ్వ నాథ సత్యనారాయణ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ వ్యవస్థాప కులు ముప్పవరపు లీలా మోహనకృష్ణ తెలిపారు. సెప్టెంబర్ 6 న ముఖ్య అతిథి సాదనాల




వెంకట స్వామి నాయుడు, ఎం.వి.ఆర్.ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పవరపు లీలా కృష్ణ మోహన్ మరియు వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా సన్మానం పొందిన వైరాగ్యం ప్రభాకర్ కు కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు సాహితీవేత్తలు కవులు అభినందనలు తెలిపారు.

# 9న వరంగల్ జిల్లాస్థాయి యోగా పోటీలు

## సెప్టెంబర్ 9 యోగ పోటీలు : జిల్లా యోగ అధ్యక్షుడు బొలిశెట్టి కమలాకర్




**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో యోగాసనా పోటీలు ఈనెల సెప్టెంబర్ 9 బుధవారం రోజున ఉదయం 8:00 గంటలకు ఓ సిటీ స్టేడియం లో జరుగునని సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కే చంద్రశేఖర్ ఆర్య, జిల్లా అధ్యక్షులు బోలిశెట్టి కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన యోగా క్రీడాకారులు సెప్టెంబర్ నెలలో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలు 8 సంవత్సరాల నుండి 45 సంవత్సరల వయస్సు గల వారికి వివిధ యోగ ఆసనాలు పోటీలు నిర్వహించబడును. ఈ పోటీలు బాల బాలికలకు మరియు పురుషులకు మరియు మహిళలకు నిర్వహించబడును. యోగా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తగు వయసు నిర్ధారణ గుర్తింపు కార్డును జిరాక్స్ కాపీ తీసుకురావాల్సిందిగా తెలిపారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు బొలిశెట్టి కమలాకర్ అధ్యక్షులు 9502002308 , పాకాల రవీందర్ 8555859650 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

# కోరుట్ల గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు పదవికి కటుకం గణేష్ రాజీనామా..

**(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)**

కోరుట్ల గణేశ నవదుర్గ మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తూ, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన వ్యక్తిగత కారణాల వల్ల, సంఘానికి సమయం కేటాయించ లేక పోతున్నందున గణేశ నవదుర్గ మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గణేశ నవదుర్గ మండలి క్రియాశీలక సభ్యునిగా కొనసాగుతానని అన్నారు. గత మూడేళ్ల నుండి అన్ని విధాల సహకరించిన సంఘ క్రియాశీలక సభ్యులకు, కార్యవర్గ సభ్యులకు గణేశ్ కృతజ్ఞతలు తెలిపారు.




# ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డు తీసుకున్న వ్యాయామ ఉపాధ్యాయు రాలు మంజుల ధరణి..




**ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జగిత్యాల కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ చేతుల మీదుగా మంజుల ధరణి జగిత్యాల జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయు రాలుగా అవార్డు అందు కున్నారు.

# కొడుకులు పట్టించుకోవడం లేదంటూ వృద్ధురాలు ప్రజావాణిలో ఫిర్యాదు..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లిహౌహౌమున్సిపల్ పరిధిలోని ఆరపేట కాలనీకి చెందిన చౌటుపల్లి సత్తమ్మ తనను ఇద్దరూ కొడుకులు ఒక కూతురు ఉన్న పట్టించుకోవడం లేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు సత్తమ్మ భర్త మూడు సంవత్సరాల క్రితం మృతి చెందారు ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు ఇద్దరు కుమారులు వివాహం అనంతరం వేరువేరుగా నివసిస్తున్నారు వారసత్వంగా వచ్చిన ఆరు ఎకరాల భూమిని కుమారులకు చెరి సగం ఇచ్చినట్లు ఆమె తెలిపారు తన పేరుపై ఉన్న మరో రెండు ఎకరాల 15 కుంటల భూమిని కూడా కుమారులు తమ పేర్లపైకి మార్చుకున్నారని వాపోయారు..

భూమిని తమ పేర్లపైకి మార్చే సమయంలో తనకు చెరో లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తామని నెలనెలా నిత్యావసర సరుకులు అందిస్తామని కుమారులు హామీ ఇచ్చారని అయితే ఇప్పటివరకు డబ్బులు డిపాజిట్ చేయకపోవడంతో పాటు సరుకులు కూడా అందించడం లేదని సత్తమ్మ పేర్కొన్నారు ప్రస్తుతం తాను ఒంటరిగా ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని తెలిపారు ఈ విషయమై కుమారులను ప్రశ్నించగా తనపై దాడి చేసి కొట్టారని ఆమె ఆరోపించారు.. దీంతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తన పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు తనను ఆదుకునేలా హౌహౌకుమారులు తన పోషణ బాధ్యత తీసుకునేలా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని అధికారులను సత్తమ్మ వేడుకున్నారు.

# పోలీసులు ప్రజాస్వామ్య రక్షకులా లేక అడ్డంకులా..?

## ప్రతిపక్ష గొంతు నొక్కడమే ప్రజాస్వామ్యమా?

## బీఆర్ఎస్ కోరుట్ల పట్టణ & మండలం లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ బైరి విజయ్ కుమార్



**(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)**

తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రలో అసెంబ్లీ ఎదుట పరిణామాలు హేయమైన ఆందోళన కలిగించేలా ఉన్నాయని పోలీస్లు ప్రజాస్వామ్య రక్షకులా లేక అడ్డంకులా..? ప్రతిపక్ష గొంతు నొక్కడమే ప్రజా స్వామ్యమా?అని కోరుట్ల పట్టణ,మండలం లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ బైరి విజయ్ కుమార్ అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకెళ్లి ప్రజా సమస్యలను ప్రస్తావించడం హక్కు అని అలాంటి ప్రజాప్రతినిధుల పోలీసుల చేత అడ్డుకోవడం, అరెస్టులు చేయడం, తోపు లాటలకు దారితీసి గాయాల య్యేలా ప్రజాస్వామ్య స్ఫూర్తి కి విరుద్ధమన్నారు. నల్ల దుస్తులు ధరించి నిరసన తెలుపడం ఒక రాజకీయ నిరసన విధానం కావచ్చు. ఆ నినాదాలపై అభ్యంతరం ఉంటే చట్టబద్ధమైన సభా నియమాల ప్రకారం వ్యవహరించాలి కానీ పోలీస్ బలాన్ని ప్రయోగించి ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల అడ్డు కోవడం పరిష్కారం కాదని అన్నారు. అసెంబ్లీ అంటే అధికార పార్టీకి మాత్రమే చెందిన ప్రదేశం కాదని

అసెంబ్లీ అంటే ప్రజల సభ.

అధికార పక్షం ఎంత ముఖ్యమో ప్రతిపక్షం కూడా అంతే ముఖ్యం. ప్రతిపక్ష గొంతు ఎంత బలంగా ఉంటే ప్రజాస్వామ్యం అంత బలం గా ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు వద్దే అడ్డు కుంటే,మరి ప్రజా సమస్యలు ఎక్కడ వినిపించాలి? ప్రతి పక్షాన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అడ్డుకోవడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు. ప్రజాస్వామ్యం లో విమర్శలను ఎదుర్కొనే ధైర్యం ఉండాలని ప్రశ్నలకు సమాధానం చెప్పే బాధ్యత ఉండాలి మహిళా ప్రజాప్రతినిధులతోనైనా, పౌరుష ప్రజాప్రతినిధులతోనైనా పోలీసులు గౌరవం, సంయమనం, చట్టబద్ధ మైన విధానం పాటించాలి. సోమవారం జరిగిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యుల పై చర్యలు తీసుకోవాలన్నారు.

అధికారం, పదవులు శాశ్వతం కాదు...ప్రజాస్వామ్య విలువలు శాశ్వతం..తెలంగాణ ఉద్యమం పుట్టిందే ప్రజల హక్కుల కోసం, ప్రశ్నించే హక్కు కోసం, స్వేచ్ఛ కోసం. అలాంటి తెలంగాణలోనే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల గొంతును పోలీసు బలంతో అణచివేయాలనుకోవడం దురదృష్టకరం. ప్రశ్నించే గొంతును అడ్డుకోవచ్చని, ప్రజల గొంతును శాశ్వతంగా అణచివేయలేరు. BRS పార్టీ ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత బలంగా కొనసాగిస్తుంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగ హక్కుల కోసం, ప్రజల గొంతుకోసం చట్టపర ప్రజాస్వామ్య మార్గాల్లో పోరాటం కొనసాగుతుందన్నారు. అసెంబ్లీ ప్రజలది – అధికార పార్టీది మాత్రమే కాదని బీఆర్ఎస్ కోరుట్ల పట్టణ ఢ మండలం లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ బైరి విజయ్ కుమార్ వెల్లడించారు.

# కాంగ్రెస్ 420 హామీల అమలుకు బీఆర్ఎస్ వినతిపత్రం

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని మండల బీఆర్ఎస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో, పార్టీ ప్రియతమ నాయకులు మాజీ ఎమ్మెల్యే, మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీల అమలు కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్ మాట్లాడుతూ

ఎన్నికల సమయంలో ప్రజలకు 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి సుమారు 1000 రోజులు పూర్తవుతున్నా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా, ఈరోజు మంథ ని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమ



సందర్భంగా 420 హామీలు, 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు, ప్రజల సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎత్తొండ జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కి హెడ్మాస్టర్‌తో కొత్త కళ విద్యుతో పాటు క్రమశిక్షణకు పెద్దపీట..



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి కోటగిరి**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తోండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎమ్ మేడం గారి నిరంతర శ్రమ, విద్యార్థుల పట్ల ఆమెకున్న తపన ఈరోజు మన ఊరి బడిని నిజామాబాద్ జిల్లాలోనే అగ్రగామిగా నిలబెడుతోంది ఆమె చేస్తున్న పనుల్లో అత్యంత ప్రశంసనీయమైనవి:సమయాన్ని మించిన సేవ కేవలం రెగ్యులర్ స్కూల్ టైమింగ్స్ వరకే పరిమితం కాకుండా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం కోసం ఆమె తన సొంత సమయాన్ని, అదనపు గంటలను స్కూల్ కోసమే కేటాయిస్తున్నారు. పరీక్షల సమయంలో పిల్లలు ప్రైవేట్ ట్యూషన్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా బడిలోనే ఉచితంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.40% మైనార్టీ విద్యార్థుల ఘనమైన మార్పు మేడం గారి ఈ అలుపెరుగని కష్టాన్ని, నాణ్యమైన చదువును చూసి మన ఎత్తోండ గ్రామం నుండి గతంలో ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే 40% కి పైగా మైనార్టీ విద్యార్థులు ఈరోజు ప్రైవేట్ మోజు వీడి మన ప్రభుత్వ పాఠశాల వైపు వచ్చారు

కఠినమైన క్రమశిక్షణ హెయిర్ స్టైల్‌లో మార్పు విద్యార్థులు బాహ్య ఆడంబరాలకు సోషల్ మీడియా ఫ్యాషన్లకు లోనుకాకుండా ఉండేందుకు అలివేలు మేడం గారు స్కూల్లో ప్రతీ విద్యార్థి పద్ధతి గల ఒకే రకమైన హెయిర్ స్టైల్ కలిగి ఉండేలా కఠినమైన క్రమశిక్షణా నియమాలను అమలు చేశారు ఇది విద్యార్థుల్లో ఫ్యాషన్లపై దృష్టిని తగ్గించి చదువుపై ఏకాగ్రతను పెంచింది సమానత్వ భావన ఒకే రకమైన దుస్తులు యూనిఫామ్ ఒకే రకమైన హెయిర్ కట్ వల్ల విద్యార్థులలో ధనిక పేద కుల మత భేదాలు లేకుండా అందరం ఒక్కటే అనే సమానత్వ భావన క్రమశిక్షణ బలంగా నాటుకున్నాయి దుకాణదారులలో అవగాహన పాఠశాల పిల్లలకు గుట్కా, పాన్ మసాలా, సిగరెట్లు అమ్మకూడదని గ్రామంలోని ప్రతి షాపు యజమానికి స్పష్టంగా చెప్పడం.నిఘా ఉంచడం: ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి పిల్లలకు వీటిని అమ్ముతుంటే, గ్రామ పెద్దల దృష్టికి లేదా పోలీసులకు సమాచారం అందించడం.పిల్లలపై శ్రద్ధ: విద్యార్థులు ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండడం కార్పొరేట్ సంస్థలకు సవాల్ ప్రైవేట్ పాఠశాలలు వేలాది రూపాయలు వసూలు చేసి కూడా ఇవ్వలేని క్రమశిక్షణను, ప్రత్యేక సమయాన్ని మన హెచ్ఎమ్ మేడం గారు ఉచితంగా అందిస్తూ విద్యా విప్లవాన్ని తెచ్చారు.డ్యూటీ టైమ్ అయిపోగానే ఇంటికి వెళ్ళిపోకుండా, మన ఎత్తోండ పిల్లల భవిష్యత్తే ధ్యేయంగా అదనపు గంటలు కష్టపడుతున్న ఇలాంటి గురువు మన ఊరికి దొరకడం మన అదృష్టం అని విద్యార్థుల తల్లిదండ్రులు మేడం గారికి పాదాభివందనాలు చెల్లిస్తూ మీ రుణం జీవితంలో మర్చిపోలేము మేడం అని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు..

# కేంద్ర మంత్రి చేతుల మీదుగా యోగా గురువు చంద్ర మౌళికి సన్మానం..




**ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా ఉత్తమ యోగ టీచర్గా ఎంపికైన కే చంద్రమౌళినీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ కవాడిగూడ సీఈఓ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో పలువురు యోగా టీచర్లను కేంద్రమంత్రి ఘనంగా సన్మానించారు ఇందులో భాగంగా న్యూ హేమ నగర్ కాలనీలో గత 25 సంవత్స రాలుగా ఉచిత యోగ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్న యోగా గురువు చంద్రమౌళి ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అభినందించారు. ఉచితంగా శిక్షణ అందిస్తున్న గురువులు చంద్రమౌళితో పాటుగా వెల్లంకి కవిత, డి ప్రసాదరెడ్డి, రమేష్, మోహన్ రావు, ఆనంద రెడ్డి లను ఈ సందర్భంగా కిషన్ రెడ్డి సన్మానించారు ఆరోగ్య భారత్ కోసం యోగా గురు వులు పాటుపడుతున్నారని కిషన్ రెడ్డి వారిని కొని యాడారు. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరు యోగా చేయా లని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ హేమా నగర్ కాలనీ అధ్యక్షులు కటకం రాజేష్, పతంజలి రాజ్య ప్రబరి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com